# తెరచిన తలుపులు

సుబ్బారావు నిద్రలేచేసరికి చంద్రశేఖరం సూట్ కేసు సర్దుకుంటున్నాడు. అప్పటికే సూట్ కేసు బాగా తిన్నవాడి పొట్టలా ముందుకువచ్చి ఇహ వీల్లేదని కండ్లు తేలవేస్తూంది. కానీ అందులోకి వెళ్ళాల్సిన మూడు డజన్ల బత్తాయిలు, మందు సీసాలు అల్లాగే పడివున్నవి. చంద్రశేఖరం వాటితో యింకా యింకా కుస్తీ పడుతున్నాడు. సుబ్బారావు పక్కమీద స్థిరమైనతాపున కూర్చొని సిగరెట్ అంటించి వినోదం చూస్తున్నాడు.

చంద్రశేఖరం మళ్ళీ అన్నీ ఒక్కొక్కటి తీసి కింద పెట్టాడు ఈసారి బత్తాకాయలు ముందు సూట్ కేసులో పెడుతున్నాడు.

'పండ్లు నలిగి పోతవోయ్'

"ఎల్లా యిక్కన్నీ పట్టడంలేదే?" చాలా నిరుత్సాహంగా అన్నాడు చంద్రశేఖరం.

'కాలేజిలో లెఖలు చెప్తావు ఈమాత్రం పట్టించలేవూ'

"అందుకూ యిందుకూ ఏమి సంబంధం? అయినా నేను ఇంజనీరింగ్ చదివిరాలేదు. కానీ నీవు చెయ్యి చేసుకోరాదు?"

సుబ్బారావు కార్య రంగంలోకి దుమికాడు. ముందు పొట్లాలు పెట్టాడు. వాటిమీద పండ్లు పేర్చాడు. సూట్ కేసేమో నిండుకు పోయిందికానీ ఈ మాటు పెట్టాల్సినది అమాంతంగా రెండింతలు పెరిగి ఊరుకుంది. ఒక్కసారి ఘట్టిగా దమ్ములాగి సిగరెట్ పారవేశాడు సుబ్బారావు.

"ఈమందు సీసాలు హోండు బ్యాగ్‌లో పెట్టుకోలేవూ"

'అల్లాగే'


**అబలసుధ**

స్త్రీ కుసుమ వ్యాధులు, అకాల బహిష్టు, బుతుబద్ధము, బుతుశూల, ఒడలునొప్పులు, తలనొప్పి, గుండెదడ కాళ్లు లాగుట, మనస్థిమితము లేకపోవుట, నిద్రపట్టకుండుట, నడుమునొప్పులు, బలహీనత, మలబద్ధము, హిస్టీరియా మొ॥ హరించును.

సీసా రు. 3/- వి. పి. రు 1/-

ఇండియన్ మెడిసిన్ హౌస్

లక్ష్మీ టాకీసు రోడ్డు - విజయవాడ-2.)


బయట బస్ వచ్చి ఆగిన చప్పుడయింది. 'సార్' అంటూ పెద్దకైజా లాడాల బూట్లు శబ్దంచేసుకుంటూ కండక్టరు వచ్చాడు.

'మూడు రహీమ్ ఇవ్వి పట్టడంలేదే'

'మా కూరలసంచీ ఉండాది కాందులో పెట్టేస్తారా సార్'

ఎత్తిమీద ఇద్దరు కాలేజి లెక్చరర్లను సతమతం చేస్తున్న విషయం కండక్టరు రాకడంతో చాలా తేలిక అయిపోయింది. సుబ్బారావు దగ్గర సెలవు తీసికొని చంద్రశేఖరం బస్సులో ఎక్కి కూర్చున్నాడు. బస్సు పెద్దగా మూలుగుతూ భారంగా కదలింది.

సుబ్బారావు తనలో తానే బిగ్గరగా నవ్వుకున్నాడు, పెండ్లయినవాడను కూర్చి జాలిపడుతున్నట్టు. అతని నవ్వులో పెండ్లయితే విడో విడరాని బంధాలు బిగించుకపోయ్యేట్లూ, వాటికి తాను చాలా దూరంగా ఉండి స్వేచ్ఛ అనుభవిస్తునట్లు

## 'భార్గవ'

స్ఫురిస్తుంది. తర్కించి చెప్పే సుబ్బారావు బుద్ధికి చంద్రశేఖరం విషయం అగమ్యగోచరమయ్యేది ఎప్పుడూ ఎడతెగని ఆలోచనలతో తల మునకలవుతున్న చంద్రశేఖర మొక పజిలయ్యాడు సుబ్బారావుకు. దాంతో ఎన్నిమార్లు ఓడిపోతున్నా గజినీ మామూదులాగా మళ్ళీ దవాలు చేస్తానే ఉన్నాడు.

చంద్రశేఖరానికి గంటకంటే ఎక్కువ సేపు వాంప్రహారు చేరేందుకు. అతనికి అదే యుగాలుగా మారి బాధపెట్టేది తన ఇంటిముందునుంచి బస్సు వెళుతుంది. ఆబస్సువాండ్లు బాగా తెలిసిన కారణంవల్ల సరాసరి ఇంటిముందే ఆపేస్తారు.

సూట్ కేసుతో దిగిపోతున్న చంద్రశేఖరాన్ని కండక్టరు ఆపి చిల్లరఎంచి చేతులో పోశాడు. ఎంత యిచ్చాడో అతను ఎంచుకోలేదు. ఎంచుకునే అవకాశం అప్పుడూ కలుగదు. డాబా ముంగిట నే నిల్లలు సుజాత ఎదురైంది.

'ఎల్లావుంది సుజాతా నాన్నకు' అని పలుకరించి ఆమె సమాధానాని కెదురుచూడకుండానే లోపలికి పరుగు తీశాడు. అట్లా తన అన్నయ్య ప్రతిసారం చేస్తున్నందువల్ల సుజాత అంతగా ఆశ్చర్యపోదు. అతన్ని సుజాత అనుసరించింది.

క్షయలాంటి పెద్దరోగాలు మధ్యతరగతి కుటుంబాలమీద అవ్యాజకరుణ చూపాయంటే ఆకరుణా సముద్రంలో బడి దారి గానక ఎట్లా కొట్టుకలాడుతారో చెప్పడం అవసరంలేదు. నిజంగా బాధపడేది అరోగి కాదు. అతనికి రోగబాధ తప్ప మరిఅంత బాధ మరేవిషయంలోనూ ఉండదు. మిగతా యింటిల్లపాది అన్ని వో త్రికష్టాలూ సహిస్తూ మవ్వాలి. వారిలందరిలో బాలాభాగం అతడే తీసేస్తారు. వీరి సంతో షాన్ని విలాసాలనీ అన్నింటినీ కొరవగా ఆ చేస్తాడు. అడివిలో ఎక్కడో నిప్పుకణంగిగి అడివినంతా దగ్ధం చేసినట్టు కుటుంబమంతా అతని రోగంవల్ల దహింపబడాలి!

చంద్రశేఖరం తండ్రి క్షయరోగి. ఒక విధంగా అతనికావ్యాధి రావడానికి కారణం తనేనని చంద్రశేఖరంలో బలమైన అనుమానం ఉంటూ ఉండేది. చంద్రశేఖరం బియ్యే అయిపోగానేక ఎక్కడో ఉద్యోగం చేసుకొమ్మని తండ్రి కామయ్య చాలా దూరం చెప్పాడు. చంద్రశేఖరం ఆ సలహాను ఖాతరు చెయ్యలేదు. ఎమ్. ఏ. చదవాలనే తృష్ణ అతనిలో సమృద్ధిగా ఉండేది. తనేం చేయాల్సింది నిర్ణయించుకొని ఫోజులో అంగీకరాసిన లెఖల్లో గట్టెక్కినవాడిగా మిత్రుడు మాటవొరసకి 'ఇంతబాగా లెఖలు చదువావే మీరెందుకు ఎమ్. ఏ. సాను చెయ్యకూడదు' అని అనేశాడు. అది అతనికి తెలికుండానే ప్రత్యేకస్థానాన్ని హృదయంలో ఆక్రమించుక కూర్చుంది అలాంటి ఆశ ఉందని అతనికే తెలీదు. బి. ఏ. లో ఎప్పుడైతే క్లాసు వచ్చిందో అప్పుడే నన్ను చూడమంటూ కండ్లయెదుట స్పష్టమైన స్వరూపంతో నుంచుంది. దాన్ని వదుల్చుకోలేక పోయ్యాడు.

తండ్రితో అదేచెప్పాడు. వారు మొండి యై దినంగా పలు విధాలుగా అన అసమర్థతను చెప్పాడు. చివరకు తల్లిచేత గూడా చెప్పించాడు. అగ ఎక రా వా గా కు ఉంటున్న ఇల్లూ తప్ప మరే ఆధారమూ లేని గృహస్థు తనకొడుకును ఇంకొన్నాళ్ళు చదివించ లేననికూడా చెప్పాడు. అది కాకుండా పెద్దవాడైన సుజాత పెండ్లి త్వరలో ముగించుకోవాలని ప్రతిమ

కాదాడు. ఇట్లా తండ్రి చెప్తుతున్న విషయాలు నిజంగా చంద్రశేఖరం లక్ష్యపెట లేదు. రెండేండ్లు పొయ్యాక సుజాత పెండ్లి తను మొయ్యగలనని సముదాయింప బోయ్యాడు. ఇంతా తను కష్టపడి చదివించి నప్పటికీ అతని చివరి కోరిక తీర్చకుంటే జీవితాంతం అతడు వాపోతాడని హనుమంతయ్య చివరకు ఇష్టపడి పంపాడు. కూతురు పెండ్లికోరకు దాస్తున్న వెయ్యిరూపాయలు చంద్రశేఖరం చేతులో కుమ్మరించాడు. సంతోషంతో ఉజ్వలమైన కొడుకుముఖం చూసి హనుమంతయ్య ఆనందాశ్రువులు రాల్చాడు. అరఎకరా మాగాణి గూడా అమ్మడు పోయింది ఆ సంవత్సరంపూర్తి చేసుకొని చంద్రశేఖరం తిరిగి యింటికి వచ్చాడు. మాగాణి అమ్మిన తాలూకు డబ్బులో నాలుగొందలు మాత్రం మిగిలాయి. రెండో సంవత్సరం అయిపోవాలంటే అదికాక అంతకు మూడింతలు అధమం కావాల్సి ఉంటుంది. తన చాలీ చాలని జీతం తిండికి సరిపోతుంది. అందులో ఏమీ మిగలదు. హనుమంతయ్యకు ఇల్లు పోకపె పెట్టడం ఇష్టం లేదు.

కాలం గిఱ్ఱున తిరిగింది. వెనకటి ఆకులు ముందుకువచ్చాయి, ముందాకులు, వెనక్కి నిష్క్రమించాయి. ఆ నాలు గొందలతో చంద్రశేఖరం కాలేజికి వెళ్లిపోయ్యాడు. రెండు నెల్లవరకు దిగులేదు హనుమంతయ్య ట్యూషన్లు ఏనాడో వదలివేసినవే మళ్ళీ కుదుర్చుకున్నాడు ప్రొద్దున ఎనిమిదింటికి వెళ్ళి ఆడపిల్లలకు చెప్పివస్తాడు. మళ్ళీబడికి పోవటం తిరిగి రాత్రి ఎనిమిదినుండి మొగపిల్లలు ఇంటికివసారు వాండ్లతో రెండు మూడు గంటలు గడచిపోతవి. ఈ ట్యూషన్లు అతనికి నూటవిభైకి తక్కువ లేకుండా సంపాదించి పెడుతున్నవి.

సగం పండిపోయిన అతను అంతకష్టానికి తాళుకోలేక పొయ్యాడు. కానీ తప్పదు. ఈ సంవత్సరమేనని అతని తాపత్రయం! దూరాన ఏదో చక్కని వెలుగు అవుపడుతూంది అది మెల్లగా తనదగ్గరకే వస్తూంది.

బళ్ళు మళ్ళీ మూశారు హనుమంతయ్యగారి ఆరోగ్యం ఒక్కమాటుగా పాడైపోయింది. అట్లా చెడిపోయిన ఆరోగ్యం తిన్నగా క్షయలోకి లాక్కుపోయింది!

ఇటా కావడానికి తనే కారణమని చంద్రశేఖరం అనుకుంటాడు. నిజంగా కర్తలెవరు? జవాబుకు గీతలను తిరగవెయ్యాలి. ఉడుకురక్తం గీతల జోలికి వెళ్లడం లేదు.

అదృష్టంబాగుండి చంద్రశేఖరం మంచి మార్కులతో పాసయినాడు. అతను చదివిన కాలేజిలోనే ఉద్యోగం కుదిరింది.

'ఎల్లావుంది నాన్నా'

'వచ్చావా నాయనా! రా కూర్చో'

సుజాత తన తల్లితో అక్కడకువచ్చింది.

'వారిమందు తెచ్చావా చంద్రా!'

'ఆఁ తెచ్చానమ్మా! ఇంద సుజాతా' అని అందాకా మోస్తున్న సూట్ కేసు అందించాడు.

'లే నాయనా అన్నంతిని పోస్తువుగాని' అంది తల్లి!

అడుగులో అడుగు వేసుకుంటూ జ్ఞాపకానికి వస్తున్న పాతవిషయాలు యత్నపూర్వకంగా నెట్టేస్తూ నడుస్తున్నాడు. తల్లి పీటవేసి అన్నం పెట్టింది.

'మీ నాన్న దగ్గర ఉండమ్మా, అన్నయ్య వచ్చేదాక' అని సుజాతను పంపింది తల్లి.

దిన దినానికి తండ్రిజబ్బు ముదురు పాకంలో పడుతోంది. సుజాతకు పెండీడు దాటిపోతూంది. ఈ రెండూ రెండు శూలాల్లాగా తల్లిహృదయాన్ని చీల్చి వేస్తున్నవి. దీనికితోడు ఇంట్లో విజృంభిస్తున్న దారిద్ర్యం. ముప్పెమ్మనలతో తల్లిని రాపాడుతున్న వీసమస్యలు. ఐ కూ కా సుజాతను రాకుండా దూరంగా తుంచిందిగూడా, ఈ ప్రస్తావన తెచ్చేందుకేమో! ఆమె కెల్లా జవాబు చెప్పమందుకపోతుంటే గుండెల్లోని అగ్నిని తాను చల్లార్చగలదు? మూడక్షుల మహత్తు తల్లి చేస్తున్న ఈ తపస్సుకు అంతం ఎప్పుడు? అసలే మలహీనురాలైన తల్లి ఈ తీరని వేదనల్లో కృశించి పోతూంది. ఈ దుర్భర పరిస్థితుల్లో తనేం చేయలేడా నిజంగా? ఇట్లా ఎంతకాలమో నిలువలేదు. అప్పుడు తనగతి! సుజాతగతి!

చంద్రశేఖరం అన్నం కలుపుతూనే ఉన్నాడు. ప్రక్కనే ఉన్నకూర కలుపుకోవాలని తోచలేదు. నిశ్చలంగా చిరో



# ★ తెరచిన తలుపులు ★

అవ్యక్తమైన ఆలోచనల్లో మునిగి తేలుతున్న తనకుమారుణ్ణి చూస్తూ నెయ్యిచిట్టితో అట్లాగే నుంచుండి పోయింది ఆమె!

'నీవెందుకు నాయనా అట్లా బాధపడతావు?

'ఏం లేదమ్మా'


"నీఆరోగ్యం కాపాడుకో చంద్రా! అక్కడ వాగివాగి వచ్చి యిట్లాంటిసమయాల్లోకూడా ఈ తెంపులేని ఆలోచనలతో మునిగితేలుతూంటే నీఆరోగ్యం చెడిపోతుందిరా"

ఆ ఉద్యోగంమీద తల్లికి సుతరామూ యిష్టమే లేదు. అట్లా అస్తమానము వాగినందుచేతనే తనతండ్రి అల్లా తయారయ్యాడని ఆమె అనుమానం!

'నువ్వనుకునేంత కష్టమేమీ అక్కడ లేదమ్మా'

'అదిసరే నాయనా' కొంచెంసేపు ఆగింది.' ఇల్లెక్కడనైనా పోకపెట్టి సుజాతను చాలా తొందరలో వదలుకోవాలి నాయనా! మీనాన్నకు అదే పెద్ద విచారంగావుంది. అదికాస్తా అయిపోతే నిశ్శబ్దంగా ఉంటారు. అల్లాఉంటే యింతగా విచారించదు నాయనా జబ్బుగూడా,

'నాన్నకు ఇల్లంటే చాలా యిష్టం



కెరటాలపై తరణి
కిరణాలత్రోవ
నేదూర తీరమున
కేగునో నావ?

—ఫొటో: కే. రామారావు, రాజమండ్రి.

గాదమ్మా! ప్రావిడెంట్ ఫండుతో కట్టించానని తన కష్టార్జితమనీ.'

'అల్లాఅని ఊరుకుంటే మరీపరిస్థితులు విషమించగలవు. చేతులుకాలాక ఆకులు పట్టుకోవడమేమంత మంచిది చంద్రా! పోనీవారికి తెలీకుండా చేసేందుకు వీల్లేదా?'

'ఆయన చేత్రాలుండాలి కాదమ్మా'

'హుం సరే' ఈమాటతో తల్లిముఖం వివర్ణమై పోయింది. ఆమెహృదయంలో పెద్ద గాయమే అయింది. సజల నేత్రాలు తనకు చూపించడ మిష్టంలేక దొడ్లోకి వెళ్లి పోయింది.

చంద్రశేఖరానికి అన్నం మరి సహించ లేదు. ప్రక్కనఉండే మజ్జిగ పోసుకొని వంజిలేచాడు.

'అప్పుడే లేచావా' అని మాత్రంవంది ఆమెను బాధిస్తుండే విషయాల్లో ఇది అంత గొప్పదిగాదు. మామూలు దినాల్లో తనిలా ప్రవర్తిస్తే అరచైనా కన్నీళ్లు కార్చైనా మళ్లీ అన్నంముందు కూలేసి దగ్గరే కూర్చుని కూరి కూరి పెట్టేది. అల్లాంటి మాతృమూర్తి.. ...

'నీవు పోమ్మా నేనుంటాను'

సుజాత తనవైపు చూడకుండా వె పోతూంది.

'ఏమ్మా నామీద కోపమా'

'మీమీద ఎందుకన్నయ్యా కోపం? నీళ్ళు పొర ఆమెకండ్లను కప్పేసింది. అక్కడ నుండి వెళ్లిపోయింది. తన మీద అందరకీ కోపముందను కుంటాడు. అందుకనే సుజాత తన్ను చూడకుండా వెళ్లిపోతుంటే అల్లా అడిగాడు.

ఇదంతా వింటున్న ముసలాయన హృదయం అంపశుకోతకు ఎర అయింది. తన కుమారుని హృదయంలో చెలరేగుతున్న తుపానులెల్లా విజృంభిస్తున్నవో ఊహించు కోలేక పోలేదు.

'నీతండ్రి అంత పాషాణమూర్తిగాదు చంద్రా'

'నేనల్లా అనుకోలేదు నాన్నా'

నాజబ్బుకు నీవు కారణమని వాపోతూ అందువల్ల నిన్నందరూ నిరసిస్తున్నారని నీ వనుకుంటున్నావు కాదు? నీ వెందుకు కారణమౌతావు నాయనా! నీ వట్లా వాపోతుంటే ఎంతమంది నిన్ను చూచి విలపిస్తున్నారో ఆలోచించు. నీవు నిశ్శంకగా ఉండు. అనుమానం పెద్ద జబ్బు నాయనా! అవ్వంతాపోనీయ్ బాబూ! సుజాతకు మంచి సమ్బంధ మేదైనా వెదకునాయనా! నేను సంపాదించుకున్న దంతా నాతో తీసుక వెళుతున్నాను. మీకేమీ మిగల్చలేక పోయ్యాను నా కింకేమీ కోరికలు లేవు. ఇదొక్కటే చూసి సుఖంగా వెళ్లిపోతాను నాయాత్రకు! భగవంతుడు పిలుస్తుండే పిలుపు నేడు దూర దూరంగా విన్పిస్తూంది. అది దగ్గరకు ఒకనాడు రానేవస్తుంది. ఆరోజు వచ్చేలోగా సుజాత గృహిణికావాలని నాఆశ!" అని కండ్లు మూసుకున్నాడు. కను కొలకుల్లోంచి వెచ్చటి నీళ్లు పార్లి చెవులదాకా జారి దిండును తడిపినవి. గద్గద స్వరంతో ఏమీ చెప్పలేక చంద్రశేఖరం అవతలికి వెళ్లిపొయ్యాడు.

•

శ్రావణమేఘాలు బాగా మూసుక వచ్చాయి. మెఱుములు ఉరుములు ఆరంభించాయి. రవ్వగాలికొంచెం కొంచెం చెవ్విన దూసుకుపోతున్నది. సంజె లలము కోకముందే నిబిడమైన చీకట్లు నిండాయి! తనతండ్రి గదిలో కిటకీలు వేస్తున్న చప్పుడవుతుంది. నిబిడమైన శ్రావణమేఘాల దివ్య సౌందర్యాన్ని చూస్తూ తన్మయుడౌతున్నాడు చంద్రశేఖరం.

అప్పుడప్పుడు గాలితోవస్తున్న వాన చినుకులు తన్ను కొద్ది కొద్ద తడిపేసి పూర్తిగా తడిపేందుకు ఉబలాట పడుతూంది. ఒక్కసారి ఉరుములు బయలుదేరి ఎక్కడో పిడుగు పడింది. సుజాత మెల్లగా అక్కడకు వచ్చింది.

'లోపలకు రాకూడదన్నయ్యా! బాగా చలి వేస్తూంది'

'వస్తన్నా నీవు లోపలికి పదమ్మా'

మళ్లీ మెరుము వచ్చింది. సుజాత తన్ను చూస్తుంది తను సుజాతవైపు చూస్తున్నాడు. ఆమె కండ్లలో ఆరిపోయిన. వెలుగులు - కరడు కట్టిన కళలూ అతడు గమనించాడు. ఆరిపోయేముందు దీపం ఎంత జాజ్వల్యమానంగా ప్రకాశిస్తుందో అది అతనికండ్లలో సుజాత చూసింది.

సుజాత నెల్లా దుఃఖానికి దూరంచేయడమా అని చంద్రశేఖర మాలోచిస్తున్నాడు. తన సోదరుని ఎట్లా సంతోషపరచాలో అర్థం చేసుకునేందుకు సుజాత తికమకలు పడుతూంది. మొత్తమ్మీద ఉభయులు స్వసుఖాలను విస్మరించారు.

'రేపే కాలేజికి వెళ్లాలి కదన్నయ్యా'

'శని ఆదివారాలు అయిపొయ్యాయిగా సుజా'

పసిపిల్లలనైతే మిఠాయి పోరుతోనో, కొత్తగుడ్డల పేరుతోనో సంతోషపరచవచ్చు. పద్దెనిమిదేండ్లుగా లోకాన్ని కళించు కుంటున్న సుజాతనెల్లా సంతోషపరచాలి?

మాటాడేందుకు పలుకుతోడు లేక మాటాడుదామన్నా మాటల్లేక తమోకోణాల్లోంచి అవుపించని వెలుగుకోసం తపించి పొయ్యే సుజాతను మానివేసిన చదువులో ప్రవేశపెడితే కొంచెం ఆమె మూగబాధ ఉపశమింపదూ?

'నీకన్నా పెద్దవాండ్లు కాలేజిలోచదువు కుంటున్నారు సుజా'

'అయితే.........'

'నీ కిష్టమయితే.........'

'చదవమంటావన్నయ్యా'

'అవునమ్మా! నీ వొంటరితనం కొంచెం పోతుంది.'





చర్మపుబాధలకన్నిటికి

"సైబాల్"

చర్మవ్యాధు లన్నిటిని శీఘ్రంగా నివారణచేసి, విష క్రిమి నాశనియై త్వరితంగా కుదుర్చుటలో "సైబాల్" ప్రసిద్ధికెక్కింది. కురుపులు, గజ్జి, ఎక్జిమా, స్కాబిస్, మొటిమలు, తామర, కాళ్లపగుళ్లు, వ్రణములు, మొదలైన వాటిని కుదుర్చడంలో అద్భుతంగా పనిచేస్తుంది.

బిడ్డల ఆరోగ్యమునకు ప్రసిద్ధిచెందినది.

"రమణీస్ బేబి గ్రైప్"

తయారీదార్లు

దిసౌత్ ఇండియన్


మాన్యుఫాక్చరింగ్ కంపెని, మధుర.

డిస్ట్రిబ్యూటర్లు:

సీతారామ జనరల్ స్టోర్సు ఏజెన్సీస్

విజయవాడ, సికింద్రాబాద్.

బరంపురం (గంజాం), బొంబాయి.



# తెరచిన తలుపులు

‘నిజమే! అమ్మ మరీ వొక్కర్తయిపోయి నాన్నతో అన్నీ పనులు ఎల్లా చేసుకొనగలదన్నాయ్’

‘అమ్మఅమ్మ వాళ్లెవళ్లనయినా తమ్ముంటే——’

‘వాళ్లు రారన్నయ్యా! అయినా మన వాళ్లయినారారు.

ఎక్కడో బాదరాయణ సమ్మంధం

‘అయితే వీళ్ళందరూ తిని పొయ్యేవాళ్లేనా’

‘పద అన్నయ్యా? ఇప్పుడాకబుర్లెందుకు? లోపలికిపోదాం పద’ అని సుజాత వెళ్ళిపోయింది.

బయట వర్షం కురుస్తూనేఉంది. ఈవర్షం అవిరామంగా కురిస్తే, ప్రళయం పుట్టుకరాదూ? అప్పుడు అందరూ ఏమవుతారు? ప్రళయంలో సాముదాయక మరణం! ఛీ! ఏంపాడు ఆలోచన! మరణమంటే అంత భయమెందుకు? చావునుండి ఎవళ్ళయినా తప్పుకోగలరా? మరి ఎందుకంతభయం? కళ్లు ఘట్టిగా మూసుకున్నాడు.

మళ్లీ బస్సుహారన్ వినిపిస్తోంది. కాళీ సూట్ కేసుతో బయలుదేరాడు. ముందొచ్చినప్పుడు సూట్‌కేసునిండా బరువు గుండెల్లో గూడా ఏదో బరువు. ఇప్పుడు ఎక్కడా బరువు లేదుగానీ హృదయంలో భయం మాత్రం కెలకరిస్తోంది. ప్రాభాత సూర్యకిరణాల్లోంచి కొంచెం కొంచెం వేడి అంతకు ముందున్న చల్లని వాతావరణాన్ని పారద్రోలి కాస్త ఆప్యాయతను ప్రసరిస్తోంది.

రూము చేరేసరికి సుబ్బారావు లేడు; ఎక్కడికో వెళ్లాడు, తాళంతీసి సూట్ కేసు లోపల పెట్టాడు. ప్రొద్దుటినుండి కాఫీకూడా తాగలేదని జ్ఞప్తికి వచ్చింది. హోటల్‌కు దారితీశాడు. తిన్నగా అన్ని పెద్దపెద్ద హోటళ్లు గడచి తన మామూలు చిన్న హోటల్‌లో జొరబడ్డాడు. నాలుగేళ్లనుండి ఇందులోనే కాఫీ తాగుతున్నాడు. తను చదువుకునే రోజుల్లో ఈ కాఫీకే ఎంతెంత దూరం నడిచి మంచికాఫీ అని తాగివచ్చేవాడు. తనీనాడు తాగేదిచాకబారు కాఫీ! కాఫీముగించి మెలగా రోడ్డు మీదకుచేరి అక్కడే ఉన్నాడు. కాలేజి కుర్రాళ్లు తన్నుచూసి దూరంగా పోతున్నారు.

‘ఇక్కడటోయ్ నీవు కాఫీ తాగేది?’ సుబ్బారావు పలకరించాడు

‘ఆఁ’

‘ఆ డంజన్‌లో ఎట్లా కూర్చొనితాగొచ్చివోయ్’

చంద్రశేఖరమేమీ జవాబీయ[illegible].



మన్మథాగమ ముహూర్తానికి
కొమ్మ కొమ్మా పూలపల్లకి!

—ఫోటో: కె. [illegible], రాజమండ్రి.


‘ఇంటిదగ్గర పిల్లోయి వాళ్లు కులాసా! అట్లాగా వారం వారం వెళ్లకుంటే తృప్తిగా కాపరమే చెయ్యలేక పోయావా?’ ఇన్ని రోజులుమళ్లీ చాలా కనిగావుంటే ప్రశ్నేదో సాహసంచేసి అడిగేశాడు. చంద్రశేఖరం ముఖం కందిపోయింది. పెదవులు కొంచెం చలించాయి. ఇవ్వంతా గమనించకుండా సిగరెట్ నిర్విరామంగా పీలుస్తున్నాడు సుబ్బారావు.

‘నీ వనుకున్నట్లు నాకు పెండ్లాముక్కడ లేదు సుబ్బారావ్, అసలు పెండ్లే కాలేదు’

‘ఆఁ ఏమిటీ నీకు పెండ్లే కాలేదా’ నిర్విణ్ణుడై పోయ్యాడు సుబ్బారావు.

‘పొరబాటయిందోయ్ వారంవారం అట్లా తప్పకుండా వెళుతుంటే అనుకున్నానోయ్’ చేతిగుడ్డతో ముఖం తుడుచుకున్నాడు సుబ్బారావు.

‘అయితేఎందుకు వెళుతున్నట్లు శేఖరం’



భ్రమరకర శింజాయితమ్మో
కొమ్మ కొమ్మా కుసుమవల్లకీ!

—ఫోటో: ఈమని సత్యనారాయణ రెడ్డి, రాజమండ్రి.

'మరణసంధ్యలో ఉంటున్న మాతండ్రిని చూసేందుకు సుబ్బారావ్. అక్కడికి వెళ్లేది నా వాంఛతో దుఃఖంలో పాలు పంచుకునేందుగ్గాని సంతోషం పొందేందుగ్గాను. నీ వనుకునేవన్నీ నిజాలనుకోకు!' అని పెద్ద పెద్ద అంగలతో వెళ్లిపొయ్యాడు చంద్రశేఖరం!

సుబ్బారావు హృదయం దెబ్బతిన్లయింది. ఎంత అపార్థం చేసుకున్నాడు తను! అతనెంతగా బాధపడ్డాడో పాపం! అసలు వాండ్లె నాన్న కేమిజబ్బో! ఎట్లాంటి విలాసాలకు ఖర్చు చేయకుండా డబ్బు దాస్తున్నాడు అందుకే కాబోలు! ఇంతవరకు అతను ఒక్క సినిమాకు వెళ్లగా తను చూళ్లేదు. ఏదో పుస్తకం చదువుతూ కూర్చునేవాడు. అతన్ని చూస్తే ఏదో వెలితిగా జీవిస్తున్నట్లుందిగానీ నిండుదనమే కనిపించదు. ఇల్లాంటి వ్యక్తిపట్ల తను ఎంత అనాగరీకంగా ప్రవర్తించాడు?

'నన్ను క్షమించు శేఖరం– నేను చాలా'

'ఆఁ ఫరవాలేదు లేవోయ్' అంటూ కాలేజికి దారితీశాడు.

అట్లా వాళ్లిద్దరూ తమహృదయాలు ఒకొరికొకరు తెలియచెప్పుకునేసరికి స్నేహసౌధంలోకి రెండో అంతస్థు ఎక్కారు. చంద్రశేఖరం హృదయంలో దహించుకపోతున్న బాధను ఎల్లా తీర్చడమో సుబ్బారావుకి అర్థం కాకుండావుంది. యూచాయగా చంద్రశేఖరం మాటలవల్ల వాండ్లె చెల్లిలి పెండ్లి పెద్దసమస్యగా ఉందని సుబ్బారావుకు తేలింది! ఇప్పుడుండే పొత్తిళ్లలో వాండ్లు అంత గొప్పగా కట్నమిచ్చి పెండ్లి చేయలేరు. నానాటికి కట్నాల రేట్లు పెరిగిపోతున్న ఈ రోజుల్లో కట్నంలేకుండా ఎవరు చేసుకుంటారు? స్నేహితుడికోసం తనీపాటి త్యాగం చేయలేడా?

తన తండ్రిని గూర్చి ఆలోచిస్తున్న శేఖరం అతని ఊహలకి అడ్డం పోలేదు. బస్సుమాత్రం వాండ్లె ఊహలని ఆపేసింది. కొత్తకొత్తగా అడుగులేస్తూ పోతున్నాడు సుబ్బారావు. తొందరతొందరగా ముందుకుసాగిపోతున్నాడు చంద్రశేఖరం. గేటుదాటి చంద్రశేఖరం పంచలోనుంచోని సుబ్బారావు కొంచెం ఎగురు చూస్తున్నాడు. సుజాత అన్నకొరకు గుమ్మంలోకి వచ్చింది అపరిచితవ్యక్తిని చూసి లోపలికి వెళ్ళిపోయింది. సుబ్బారావు ఆమెవెళ్ళిన దిక్కే చూస్తూ బస్సు ఆగడంచేత అసంపూర్ణంగా వొదిలేసిన ఆలోచనలు పూర్తి చేసుకుంటున్నాడు.

హాల్లో సుబ్బారావును కూర్చోపెట్టి తండ్రి గదిలోకివెళ్లి పొయ్యాడు చంద్రశేఖరం ఇందాక అవుపించిన సౌమ్యవదనం మళ్ళీ అవుపిస్తే బావుండుననుకుంటున్నాడు సుబ్బారావు.

చంద్రశేఖరం కాఫీ అందిస్తూ 'మా నాన్నను చూస్తావా సుబ్బారావ్' అన్నాడు.

'ఆఁ పోదాం'

కాఫీకప్పు క్రిందపెట్టేసి కాళ్ళకున్న బూటు విప్పి రోగిగదిలోకి ప్రవేశించాడు సుబ్బారావు. సుజాతకు ఈ అపరిచితుని దర్శనం మళ్ళీ అయింది. సుబ్బారావు పరీక్షగా ఆమె కండ్లలోకి చూశాడు. అక్కడినుండి సుజాత వెళ్ళి పోబోతూంది.

హనుమంతయ్య 'ఉండమ్మా ఏం ఫరవా

# ★ తెరచిన తలుపులు ★

లేదు' అన్నాడు. సుజాత మరి వెళ్ళలేక పోయింది.

'అదికాదు నానా! మీకు మందు వేళ అయింది' అంది.

'ఇంకా ఏం మందులు సుజా! కూర్చోండి నాయనా! వారిని అట్లా కూర్చోమను చంద్రా! వీరేకదూ మీ రూమ్ మేట్! వీరు తర్కం చెబుతారన్నావ్ కదూ ఆఁ వీరి పేరు...'

'సుబ్బారావు.'

'ఆఁ....చాల సంతోషమైంది నాయనా! మిమ్మల్ని చూడ్డంచేత అన్నాడు.

ఏదో ప్రశ్న వెయ్యాలి కనుక సుబ్బారావు 'డాక్టరేమంటాడండీ' అని అడిగాడు.

'ఇంకా కొద్దిరోజులు మాత్రమే చను రుందంటాడు.'

'నాన్నా ఏమిటి మీ వేదాంతం....'

'చూడు సుబ్బారావ్ నీవు చూడు! ఇంకా నేను.... సుజాతా పోమ్మా పో మందు తే పో!'

ఆర్ద్రమైన కండ్లను చాటుగా తుడుచుకొని వెళ్ళింది సుజాత!

'మీరన్నీ తెలిసినవారు, మీరే ఆడవాళ్ళముందు అల్లా మాట్లాడితే వాళ్లు హడలిపోరండీ పాపం! ఆ అమ్మాయి చూడండి ఎంతగా కుమిలిపోతుందో!' అన్నాడు సుబ్బారావు.

'పొరబాటయింది నాయనా! నీవన్నది నిజమే!'

సుబ్బారావు నిశ్చయానికి రావడంలో కాలాన్ని ఏమంత దుబారా చెయ్యలేదు.

అతని నిశ్చయాన్ని విని శేఖరం రెండింతలు మనిషయ్యాడు. అతని కండ్లలో వెలుగులు స్ఫుటంగా ఉట్టిపడుతున్నవి.

శేఖరం చాలా చురుగ్గా పెండ్లి ప్రయత్నాలు ప్రారంభించాడు. ఇల్లుమీద రెండు వేలు సిగల తీశాడు. సుబ్బారావుతో తాము కట్నమిచ్చే స్థితిలో లేమని ముందుగానే చెప్పిఉన్నాడు.


ఆ ఇంట్లో ఒక క్షయరోగి చావు బ్రతుకుల మధ్యదశలో పడిఉన్నాడనే విషయం అందరూ మర్చిపోయినట్లున్నారు. కామమంతయ్య గూడా ఆ విషయం విస్మరించాడు. అందరి కండ్లలోను ఓ నవ్యతేజస్సు చిలుకుతూంది కానీ దాని వెనుక ఎంతి భయంకర సత్యం దాగిఉందో వాండ్లల్లో ఒకళ్ళయినా ఊహించుకునేందుకు కొన్త


## నాలుగు ఔషధములు కలిసినది

అనాసిన్ విజ్ఞాన శాస్త్రయుక్తంగా నాలుగు మందులు కలియకతో తయారింపబడినది. త్వరితంగా బాధనివారణ యిచ్చుటకు కారణం ఇందులో కలిసియుండు ఈ ఔషధములే :

1. క్వైనైన్: అధిక శక్తినిచ్చు ఔషధమని మరియు జ్వరనివారణియని ప్రఖ్యాతిగాంచిన ఔషధ సమ్మేలనం. జ్వరాన్ని తగ్గించడంలో సాటి లేనిది;
2. కఫీన్ : బలహీనానికి మరియు చిక్కిపోయి వందులకు తగిన ఔషధమని విరివిగా వాడబడు చున్నది.
3. ఫినాసిటిన్ : తీవ్రమైన బాధా నివారణి మరియు జ్వర నివారణియని ఖ్యాతిచెందినది.
4. అసిటైల్ సాలిసిలిక్ ఆసిడ్ : ఇది తలనొప్పి, మరియు అలాటి వివిధ బాధలను పోగొట్టుటకు ఉపయోగబడుచున్నది.

వైద్యశాస్త్ర రీత్యా లేక సమ్మేలన శక్తిచేత అనాసిన్ మాత్రం, త్వరితంగాను, నిరపాయంగాను, దృఢంగాను, బాధలనుండి, తలనొప్పి, జలుబు జ్వరం, దంతపు పోట్లు, కండరముల పోట్లు, వాయువు నొప్పులు మొదలగుబాధలను నివారించును.




ఎల్లప్పుడును
**అనాసిన్**
బిళ్ళలే
కావలేననికోరండి


2 మాత్రలుగల పాకెట్లందును మరియు 12 మాత్రలుగల అపహరించలేని డబ్బాలందును దొరకును


యినా ప్రయత్నం చేయడంలేదు. ఏ నీలాకాశంలో పరిపూర్ణ కళలతో విరాజిల్లే చందమామపైకి ఎలాంటి కరాళ నిబిడ మేఘాల గుంపులు పొంచి మూసికవస్తాయో ఎవరికి తెలుసు?

ఆవేళ చంద్రశేఖరం పేరుతో ఓ ఉత్తరం వచ్చింది. ఆ ఉత్తరం సుబ్బారావు రాశాడు. చెప్పుకోదగ్గ విషయాలు అందులో లేవు కానీ కుటుంబంలో సమ్మోదం చేయడం వాళ్ళమ్మగా-రికి ఇష్టంలేదట. అట్లా విసరు చేస్తే శాని లోకి ఉరుకుతుందట ఆమె! అందువల్ల ఈ విషయంలో తాను ఇంకా కొంచెం కాలం ఆలోచించుకోవాలని మాత్రమే వ్రాశాడు.

ఆ ఉత్తరం హనుమంతయ్యమీద అంతగా


"ఎంతో తెల్లనిది—ఎంతో శుద్ధమైనది—
లక్స టాయ్‌లెట్ సబ్బు యొక్క నురగ ఎంతో
మెత్తగాను, సువాసనగాను వుంటుంది"
అని
కుమారి కమల
చెప్పుచున్నది



లక్స టాయ్‌లెట్ సబ్బు ఎందుకు అంత తెల్లగాయున్నది? దీన్ని తయారుచేయుటలో అతిపరిశుద్ధ నూనెలే ఉపయోగించబడుతాయి గనుక. కుమారి కమల ఇలా చెప్పుచున్నది: "లక్స టాయ్‌లెట్ సబ్బు నా సంపూర్ణ సౌందర్య సహకారి. దాని గుణకరమైన మృదువగు నురగ చర్మ రంధ్రాలను లోతునుండి శుభ్రపర్చి, నా చర్మాన్ని పట్టువలె మెత్తగాను, శుభ్రముగాను యుంచుతున్నది. దాన్ని రోజూ వాడి మీ ముఖ వర్చస్సును మనోహరంగా యుంచుకొండి. దాని సువాసనకూడా మీకు మిక్కిలి ఇష్టముగా నుంటుంది."

గొప్ప వార్త!
శరీరమంతా సౌందర్యముగా నుండుటకు
క్రొత్త
పెద్దసైజు సబ్బు
ఇప్పుడు దొరకుచున్నది
ఇవ్వాళే దానిని వాడి చూడండి!

"...అందుకే నేను పరిశుభ్రతకు, దివ్యమైన ముఖవర్చస్సుకు, లక్స టాయ్‌లెట్ సబ్బుమీద ఆధారపడతాను!"

★ సినీమా తారలకు సౌందర్యమునిచ్చు సబ్బు ★

LTS. 428-X52 TL

# తెరచిన తలుపులు

దెబ్బతీస్తుందని ఎవరూ అనుకోలేదు. ఒక్కొక్కప్పుడు ఎవరూ అనుకోనివి, అనుకోలేనివి జరిగినా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు అంతగా! క్షయరోగంతో కుస్తీపడుతున్న హనుమంతయ్య కూతురు పెండ్లి అనే ఉత్సాహం వల్ల మామూలు మనిషిలా ఉన్నాడు. అది మొదట్లోనే నాశనమయ్యేసరికి జబ్బు విజృంభించింది. దగ్గు తెరకమ్మి, కొంచెం నెత్తురు కక్కి అంతవరకూ ఉన్న ఆశను, పెండ్లి గాని కూతురునూ వదలి వెళ్ళిపోయాడు.

ఆదిలోనే హంసపాదు లేర్పడ్డ సుజాత పెండియత్నం, భర్త హఠాన్మరణం ఈ రెండు దెబ్బలతో చంద్రశేఖరం తల్లి కూలి నేలకరచింది. హిందూసమాజంలోని ఒక మనిషికి చివరిసారి జరగాల్సిన కర్మకాండ యావత్తూ బాగా జరిగిందనే తృప్తి ఒక్కటే మిగిలిందామెకు!

ఇహ సుజాత పెండ్లిని తొందరించేవాళ్లు లేరు. అంతే ఉన్నా సుదీర్ఘమైన విరామకాలం వచ్చిపడింది. తండ్రి చనిపోయిన క్రొత్తలో పెండ్లికూతురుగా ముస్తాబవడానికి ఏ బాలికా ఇషపడదు.

హఠాత్తుగా సుబ్బారావు వచ్చాడు. హనుమంతయ్యగారి మరణం తెలుసుకున్నాక చంద్రశేఖరానికి తన ముఖం చూపలేకపోయ్యాడు. అతడంతలో ఇంత విపరీతం జరుగుతుందనుకోలేదు.

'ఇట్లా జగుగుతుందని నేను అనుకోవటం లేదు చంద్రశేఖరం.'

'ఊఁ'

'చాలా దారుణమే జరిగింది.'

ఇట్లాంటి ఆదరింపుమాటలు అయినాక సుబ్బారావు తన విషయం బయటపెట్టాడు. అదివిని చంద్రశేఖరం పలకనూ లేదు. ఉలకనూ లేదు. అసలా మాటలు విన్నాడనైనా అనిపించదు.

సుజాత కాఫీ తెచ్చి సుబ్బారావును చూడనైనా చూడకుండా వెళ్ళిపోతూంది.

'నీతో కొంచెం మాటాడాలి సుజాతా! దయచేసి కాస్త తీరిక చేసుకుంటావా!'

గిరుక్కున వెనక్కు తిరిగింది. సూటిగా అతని కండ్లలోకి చూసి వెంటనే తల వొంచుకుంది సుజాత!

అతని కండ్లు చాలా అర్ద్రంగా ఉన్నవి. "నామీద మీకందరకూ కోపమని తెలుసు! నేను చేసిందీ తప్పుకాదనుకుంటాను. మోసం చేద్దామని తలంపు లేదు మన సమాజంలో అవిద్యవల్ల ఎంతెంత మూర్ఖాభిప్రాయాలు బలంగా ఉంటవో మీకు తెలియనిది కాదు. 'క్షయ జబ్బు వారసత్వంగా వస్తుంది, రేపు నీ పిల్లలకుకూడా వస్తుంద'ని అమ్మ ఈ పెండ్లి మానమంది. ఆమెలో పాతుకపోయిన ఈ భావాన్ని పార్ద్రోలాలంటే కొంచెం వ్యవధి కావాలి! అదే మీకు రాశాను. నా ఉత్తరంతో ఈ విపరీతం జరుగుతుందని ఊహించుకోలేకపోయాను అదే నా తప్పు! ఆమెకు చాల మంది డాక్టర్ల చేత కడకు నాటువైద్యుల చేత కూడా చెప్పించాను. ఎంతో కష్టపడ్డాను—ఆమెలో పాతుకపోయి కూర్చున్న మూఢ భావాన్ని దూరం చేయాలని. ఎంతో ప్రయాసమీద ఆమె తన ఉద్దేశాన్ని నేటికి మార్చుకుంది ఇప్పుడు నాకేమీ ఫరవాలేదని ఎంతో సంతోషంతో వచ్చాను. నా సంతోషాన్ని వినాశో భగవంతుడు నాకు తెలీనివ్వకుండానే హరించేసి వినోదం చూస్తున్నాడని ఈనాడు తెలుసుకున్నాను సుజాతా! నీ విశాల హృదయంలో కొంచెం చోటు కావాలని నేను చాలరోజుల క్రిందనే అనుకొని, ఆ చోటు నాకోరకు నిర్దేశింపబడిందని కూడా అనుకున్నాను" తల నేలకు దింపుకున్నాడు. చంద్రశేఖరం కండ్లుమూసుకుని నిశ్చలంగా ఉన్నాడు.

"కాఫీ చల్లారిపోతూంది ముందది తాగండి! వొద్దొద్దు అది మీరు తాగలేరు, వేడిచేసి తెస్తాను" అని రెండు కప్పులూ చేతుల్లోకి తీసుకుంది సుజాత.

'చల్లబడిపోతున్న నా హృదయాన్ని కూడా వెచ్చబరుస్తావనుకుంటాను.

సుజాత నవ్వి వెళ్ళిపోయింది ఇద్దరూ మౌనంగా కూర్చున్నారు. కొంచెంసేపటకి సుజాత వేడి కాఫీతో వచ్చింది. ఆమె వెంట తల్లికూడా వచ్చింది

"మీ ఇద్దరినీ నేను హృదయపూర్వకంగా ఆశీర్వదిస్తున్నాను నాయనా! భగవంతుడు మిమ్మల్ని ఏనాడో కలిపాడు. దాన్ని ఎవ్వరూ విడదియలేరు నాయనా! నీవేమీ సందేహపడకు" అందామె!

వాండ్లిద్దరూ ఆమెకు నమస్కరించారు! అతడు కండ్లుమూసుకొనే ఉన్నాడు!!!

★


ప్రమాద రక్షణకు
ప్రశస్తమైనది
భీమా

ఎప్పుడే ప్రమాదం వచ్చేదీ, ఏ క్షణం ఎలా ఉండేదీ తెలియని ఈదినాల్లో
అగ్ని * మోటార్ కార్ * కార్మిక నష్టపరిహారం
నౌక * ఫయడిలిటీ గ్యారంటీ * మొదలైన భీమాలకు
—మాతో సంప్రదించండి;—

యునైటెడ్ ఇండియా ఫైర్ అండ్
జనరల్ ఇన్సురెన్సు కంపెని లిమిటెడ్,
"యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్సు"
ఎస్ప్లనేడ్ - మద్రాసు.

Telephone : 4241. Telegrams "UNIGEN"

బ్రాంచీలు :
బొంబాయి - కలకత్తా - కొలంబో - సింగపూరు - విజయవాడ - ఢిల్లీ - పాట్నా - లక్నో - బెంగుళూరు - కోయంబత్తూరు.





కేశవర్ధినికి అకాల నెరసిన అపుటకు
కాష్మీర్ - కుసుం
మీ ఇష్టమైన నూనెలో నానుండి
యునైటెడ్ కేసరక్, బందరు వీధి, మద్రాసు-1 విజయవాడ
నిరపాయకరమైన
నంబరుగూడ పండ్లపొడి
ఇతర 54 ఔషధముల జాబితా ఉచితము.